


RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి | సంపుటి 02 | సంచిక 265 | 19 ఫిబ్రవరి 2025 | వెల -1 | పేజీలు -8

## చంద్రబాబు కృషితోనే కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి కేటాయింపులు పెరిగాయి



### కేంద్రమంత్రి రామ్మోహన్

ఢిల్లీ

గత సర్కార్ చేసిన తప్పులు ఇప్పుడు నిధుల సమీకరణకు అడ్డంకిగా మారాయన్న మంత్రి

ఏపీలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం నడుస్తోందన్న రామ్మోహన్ నాయుడు

గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు కృషితోనే కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి కేటాయింపులు పెరిగాయని తెలిపారు. గత ... కమీషన్ లో రూ. 15వేల

2

# సృజనాత్మకతతో విద్య

## ఎపి ప్రభుత్వ లక్ష్యం

### విద్యానైపుణ్యాల పెంపుదలకు సింఘానియా ట్రస్ట్ తో ఒప్పందం

### మంత్రి నారా లోకేష్ సమక్షంలో సింఘానియా గ్రూప్ ఎంఓయు



అమరావతి:

జాతీయ విద్యావిధానం లక్ష్యసాధనలో భాగంగా రాష్ట్రంలో విద్యానైపుణ్యాల అభివృద్ధి చేసేందుకు శ్రీమతి సులోచనాదేవి సింఘానియా స్కూల్ ట్రస్ట్ తో ఎపి ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఈ మేరకు ఉండవల్లి నివాసంలో ఎపి ప్రభుత్వంతో ఈ మేరకు సింఘానియా గ్రూప్ (రేమండ్స్), ఎపి ప్రభుత్వ ప్రతినిధుల నడుమ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఇందులో భాగంగా తొలుత ట్రస్ట్ ఆధ్వర్యాన తిరుపతి జిల్లాలోని 14 పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరు, నాణ్యత, ఉపాధ్యాయ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణ, జాతీయ విద్యావిధానంతో సమాంతరంగా, సాంకేతికత అనుసంధానం వంటి అంశాల్లో విద్యా నైపుణ్యాన్ని తీసుకురావడం ద్వారా పాఠశాలల నిర్వహణలో మార్పులు తేవాలని నిర్ణయించారు. ఐదేళ్ల వ్యవధిలో అమలుచేసే ఈ కార్యక్రమం ద్వారా 1 లక్ష మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుంది. ఆ తర్వాత అమరావతి, విశాఖపట్నం, కాకినాడకు కూడా ట్రస్ట్ సేవలను విస్తరిస్తారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... రాబోయే ఎపిలో విద్యారంగాన్ని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని

2

## జగన్ ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాల్సిందే.... ఏపీ పోలీసు అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం




విజయవాడ

పోలీసులు రిటైర్ అయినా సరే... తీసుకొచ్చి బట్టలూడదీసి నిలబెడతామని వ్యాఖ్యలు

జగన్ వ్యాఖ్యల నేపథ్యంలో ఏపీ పోలీసు అధికారుల సంఘం ప్రెస్ మీట్

ఇవాళ విజయవాడ జైల్లో వల్లభనేని వంశీని పరామర్శించిన తర్వాత వైసీపీ అధినేత జగన్ మీడియాతో మాట్లాడుతూ పోలీసులపైనా

2

## యోగి సర్కారు కుంభమేళాను అద్భుతంగా నిర్వహిస్తోంది

**సనాతన ధర్మంపై కామెంట్లు చేయడం ఈజీనే... కానీ...!: పవన్ కల్యాణ్**

మహా కుంభ్ ను మృత్యు కుంభ్ అని పేర్కొన్న మమతా బెనర్జీ

హిందూ మతంపై చాలా సులభంగా కామెంట్లు చేస్తుంటారన్న పవన్

ఇతర మతాలపై ఇలా వ్యాఖ్యలు చేయరని వెల్లడి

దుర్ఘటనలు జరగాలని ఎవరూ కోరుకోరు కదా అని స్పష్టీకరణ

ప్రయాగరాజ్



2

## అధికారంలోకి వచ్చాక వారందరి సంగతి తేలుస్తాం : వైఎస్ జగన్

### తప్పుడు కేసు పెట్టి వల్లభనేని వంశీని అరెస్టు చేయించారు

### చంద్రబాబుతో కలిసి పోలీసులు దిగజారి వ్యవహరిస్తున్నారు

విజయవాడ



## పర్యాటక రంగంలో పెట్టుబడుల ఆకర్షణ కోసం న్యూఢిల్లీ వెళ్లిన మంత్రి దుర్గేష్

అమరావతి



న్యూఢిల్లీ పర్యటనలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్.పర్యాటక రంగంలో పెట్టుబడుల ఆకర్షణ కోసం న్యూఢిల్లీ వెళ్లిన మంత్రి దుర్గేష్.రేపు ద్వారకా ఢిల్లీలోని యశోభూమిలో జరిగే సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్ అండ్ టూరిజం ఎగ్జిబిషన్-2025 ప్రారంభోత్సవంలో పాల్గొననున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కోసం ఢిల్లీ పర్యటనకు వెళ్లిన మంత్రి రాష్ట్ర పర్యాటకరంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను ఎస్ఎటీటీఈ-2025 లో వివరించనున్న మంత్రి దుర్గేష్

## ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి 20 రాష్ట్రాల సీఎంలు, రైతులు!

### సినీ, పారిశ్రామిక ప్రముఖులు, ఇతర దేశాల దౌత్యవేత్తలకు ఆహ్వానం

### హాజరు కానున్న బాబా రాందేవ్, స్వామి చిదానంద, బాబా భాగేశ్వర్ ధీరేంద్ర శాస్త్రి

ఢిల్లీ

రేపు ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార మహోత్సవానికి 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు, 50 మందికి పైగా సినీ,

2




## సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి హైదరాబాద్ తీసుకెళ్లిన వంశీ

### సీసీ కెమెరా దృశ్యాలు విడుదల చేసిన మంత్రి కొల్లు రవీంద్ర

2

అమరావతి





## చంద్రబాబు కృషితోనే కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి కేటాయింపులు పెరిగాయి

కోట్ల నష్టం వచ్చిందన్నారు. కానీ, చంద్రబాబు విజ్ఞప్తి మేరకు ఆ స్కీమ్ ను కేంద్రం మరో ఏడాది పొడిగించిందని చెప్పారు.

గత సర్కార్ చేసిన తప్పులు ఇప్పుడు నిధుల సమీకరణకు అడ్డంకిగా మారాయని అన్నారు. అయితే, చంద్రబాబు కృషితో ఎన్నడూ లేని విధంగా గత ఏడు నెలల్లో ఏపీకి కేంద్రం సహకారం అందించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం నడుస్తోందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు.

# సృజనాత్మకతతో విద్య ఎపి ప్రభుత్వ లక్ష్యం

తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు అమలుచేస్తున్న మూస పద్ధతులకు స్వస్తిచెప్పి సృజనాత్మకత పెంపొందించేలా కెజి టు పిజి విద్య కరిక్యులమ్ లో సమూల మార్పులు తెస్తున్నామని చెప్పారు. కళాశాల నుంచి బయటకు వచ్చే విద్యార్థికి వెనువెంటనే ఉద్యోగం లభించేలా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.

సింఘానియా గ్రూప్ చైర్మన్ గౌతమ్ హరి సింఘానియా మాట్లాడుతూ... విద్యార్థులను ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యవంతంగా తయారు చేయడమే తమ లక్ష్యమని అన్నారు. పిల్లలకు మరింత ప్రభావవంతమైన, ఆకర్షణీయమైన అభ్యసన విధానాల్లో బోధన చేసేందుకు వీలుగా ఉపాధ్యాయుల సామర్థ్యాలను బలోపేతం చేసేందుకు విజయవాడ, వైజాగ్, అమరావతిలో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. పాఠ్యాంశాల్లో సాంకేతికతను సమగ్రపరచడం, ఆంగ్లంలో విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలను బలోపేతం చేయడం ద్వారా విద్య నాణ్యతను పెంచడం ఈ సహకారం లక్ష్యం. ఉపాధ్యాయులను ఆధునిక సాంకేతికతతో సన్నద్ధం చేయడంతోపాటు డిజిటల్ సాధనాలను ఉపయోగించేలా శిక్షణ ఇస్తాం. ఆంగ్ల భాషా ప్రావీణ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఉన్నత విద్య, కెరీర్ అవకాశాలకు అవసరమైన అవసరమైన నైపుణ్యాలు కలిగిన విద్యార్థులు తయారవుతారని అన్నారు.

సింఘానియా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరక్టర్ రేవతి శ్రీనివాసన్ మాట్లాడుతూ... విద్య ప్రగతికి పునాది, ఈ భాగస్వామ్యం ద్వారా స్థానిక తరగతి గదులకు ప్రపంచ ఉత్తమ పద్ధతులను పరిచయం చేయడమే మేము లక్ష్యంగా పెట్టుకున్నాం. ఉపాధ్యాయుల శిక్షణ, సాంకేతికతతో కూడిన అభ్యాసం, ఆంగ్ల ప్రావీణ్యంపై దృష్టి సారించాం. విద్యార్థులను విద్యాపరంగా సుసంపన్నం చేయడమే కాకుండా భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నైపుణ్యవంతమైన విద్యను పొందేలా చేస్తుంది. ఈ భాగస్వామ్యం అకడమిక్ ఎక్సలెన్స్, సమగ్ర అభివృద్ధిని పెంపొందించడానికి దోహద పడుతుంది. రాబోయే 5 సంవత్సరాలలో సింఘానియా గ్రూప్ విజయవాడ, కాకినాడ, విశాఖపట్నంలలో ఉపాధ్యాయ శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక అనుసంధానం వంటిపై శిక్షణ ఇచ్చి విద్యాస్థాయిని పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రేమాండ్స్ ఇండిపెండెంట్ డైరక్టర్ కె.నరసింహమూర్తి, కార్పొరేట్ ఎఫైర్స్ హెడ్ జతిన్ ఖన్నా, సింఘానియా ట్రస్ట్ ప్రిన్సిపాల్ రేవతి శ్రీనివాసన్, కార్పొరేట్ కమ్యూనికేషన్స్ హెడ్ రోహిత్ ఖన్నా, చీఫ్ గార్మెంటింగ్ బిజినెస్ ఆఫీసర్ మనీష్ భారతి, రేమాండ్స్ ఇంజనీరింగ్ బిజినెస్ సిఇఒ గౌతమ్ మైనీ, చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ నవీన్ శర్మ, చైర్మన్ సెక్రటరీ అతుల్ ఖేల్కర్ పాల్గొన్నారు.

# యోగి సర్కారు కుంభమేళాను అద్భుతంగా నిర్వహిస్తోంది

యూపీలోని ప్రయాగరాజ్ లో కుంభమేళాలో పాల్గొన్న సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను జాతీయ మీడియా పలకరించింది. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మహా కుంభ్ ను మృత్యు కుంభ్ గా అభివర్ణించడం పట్ల పవన్ స్పందించారు. ఈ వ్యాఖ్యలు చాలా తప్పు అని ఖండించారు. "సనాతన ధర్మంపై, హిందూ ధర్మంపై చాలా సులభంగా వ్యాఖ్యలు చేస్తుంటారు... అదే మన నాయకులతో వచ్చిన సమస్య. వారు హిందూ మతంపై చేసినంత సులభంగా ఇతర మతాలపై వ్యాఖ్యలు చేయరు. ఇలాంటి ధోరణి ఉన్న నాయకులతో కష్టమే. తమ వ్యాఖ్యలతో కోట్లాది మంది ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నామని వాళ్లు తెలుసుకోరు. కుంభమేళాలో కొన్ని ఘటనలు జరిగాయంటే అది నిర్వహణా వైఫల్యం అనలేం. కోట్లాది మంది తరలివచ్చే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఏ ప్రభుత్వానికైనా అత్యంత క్లిష్టమైన సవాల్ గా నిలుస్తుంది. దుర్ఘటనలు, దురదృష్టకర ఘటనలు జరగాలని ఎవరూ కోరుకోరు కదా. నాకు తెలిసినంతవరకు యోగి ప్రభుత్వం కుంభమేళాను అద్భుతంగా నిర్వహిస్తోంది. కొన్ని సంఘటనలు జరగడం దురదృష్టకరం. ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దని ఎంతో రాజకీయ అనుభవం ఉన్న నేతలకు చెబుతున్నాను. ఇలాంటి వ్యాఖ్యలు సరికాదని నా అభిప్రాయం" అంటూ మమతా బెనర్జీ వ్యాఖ్యలను పవన్ తప్పుబట్టారు.

# అధికారంలోకి వచ్చాక వారందరి సంగతి తేలుస్తాం : వైఎస్ జగన్

విజయవాడలోని జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైఎస్సార్సీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్?మోహన్? రెడ్డి ములఖాత్ అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తప్పుడు కేసు పెట్టి వంశీని అరెస్ట్ చేయించారని ఆరోపించారు. చంద్రబాబుతో కలిసి పోలీసులు దిగజారి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పోలీసులు టీడీపీ వారికి సెల్యూట్ చేస్తున్నారని ఆక్షేపించారు. పోలీసులు టోపీ మీద ఉన్న మూడు సింహాలకే సెల్యూట్ చేయాలని టీడీపీ నేతలకు కాదని జగన్ పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చాక వీరందరి సంగతి చూస్తామని హెచ్చరించారు. వంశీ అరెస్ట్ చేసే సమయంలో ఓ సీఐ చాలా దురుసుగా ప్రవర్తించినట్లు చెప్పారు. ఏడాదిలో రిటైరవుతున్నానంటూ ఆయన అలా వ్యవహరించారని అన్నారు. కానీ తాము అధికారంలోకి వచ్చాక ఆ సీఐ రిటైరైనా సరే అతని సంగతి తేలుస్తామని వ్యాఖ్యానించారు. పోలీసులు వ్యక్తిత్వాన్ని కాపాడుకోవాలని జగన్ సూచించారు. అన్యాయాలు, అక్రమాలు చేసిన నేతలనూ వదలబోమని జగన్ హెచ్చరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లా అండ్ ఆర్డర్ , ప్రజాస్వామ్యం దిగజారిందని ఆరోపించారు. వంశీని అరెస్ట్ చేసిన తీరే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. గన్నవరం తెలుగు దేశం పార్టీపై దాడి కేసులో బాధితుడుగా ఉన్న సత్యవర్ధన్ కుటుంబాన్ని చంద్రబాబు బెదిరించారని చెప్పారు. వంశీపై తప్పుడు కేసు పెట్టించి అరెస్ట్ చేయించారని విమర్శించారు. గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి సమయంలో వంశీ ఘటనాస్థలంలో లేకపోయినా చంద్రబాబు, లోకేశ్ అక్రమ కేసు పెట్టించారని జగన్ ఆరోపించారు. ఆయన ఎదుగుదలను ఓర్వలేకే ఇదంతా చేశారని చెప్పారు. సత్యవర్ధన్ పోలీసులు సహా జడ్జి ముందు ఇచ్చిన స్టేట్?మెంట్లలో ఎక్కడా వంశీ పేరు ప్రస్తావించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో మాఫియా సామ్రాజ్యం నడుస్తోందని ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వచ్చాక వేధించిన వారందరిపైనా చర్యలు తీసుకుంటామని వ్యాఖ్యానించారు. జైలు వద్దకు ఆ పార్టీ నేతలు పేర్ని నాని, కొడాలి నాని, మల్లాది విష్ణు, నందిగం సురేశ్, దేవినేని అవినాష్ వచ్చారు.

# ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి 20 రాష్ట్రాల సీఎంలు, రైతులు!

పారిశ్రామిక ప్రముఖులు, విదేశీ రాయబారులు, కేంద్ర మంత్రులు, బీజేపీ అగ్రనేతలు హాజరు కానున్నారు. ఇటీవల జరిగిన ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. దాదాపు 27 సంవత్సరాల తర్వాత దేశ రాజధానిలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరనుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ వేడుకకు పలువురు సినీ ప్రముఖులతో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్తలను కూడా ఆహ్వానించినట్లు సమాచారం. వీరే కాకుండా, ఢిల్లీకి చెందిన పలువురు రైతులు, మురికివాడల నివాసితులు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను సైతం ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్, స్వామి చిదానంద, బాబా భాగేశ్వర్ ధీరేంద్ర శాస్త్రి హాజరు కానున్నారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.

ఎల్లుండి సాయంత్రం 4.30 గంటలకు నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. అయితే, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది ఇంకా ప్రకటించలేదు. మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్ వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రేపు బీజేపీ శాసనసభా పక్షం సమావేశమై, శాసనసభా పక్ష నేతను, మంత్రులను ఎన్నుకోనుంది.

# సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి హైదరాబాద్ తీసుకెళ్లిన వంశీ సీసీ కెమెరా దృశ్యాలు విడుదల చేసిన మంత్రి కొల్లు రవీంద్ర

పులివెందుల ఫ్యాక్షనిజాన్ని రాష్ట్రమంతటా వ్యాప్తి చేయాలనుకుంటే ఊరుకునేది లేదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. వల్లభనేని వంశీతో పాటు అందరి బాగోతాలు బయటకు వస్తున్నాయని చెప్పారు. ప్రశాంతమైన కృష్ణా జిల్లాలో అల్లర్లకు యత్నిస్తే సహించమన్నారు. సత్యవర్ధన్?ను కిడ్నాప్ చేసి హైదరాబాద్ తీసుకెళ్లిన సీసీటీవీ ఫుటేజీని ఆయన విడుదల చేశారు. ఈ నెల 11న మై హోమ్ భుజాలో రికార్డైన దృశ్యాలను కొల్లు బయట పెట్టారు. సత్యవర్ధన్?ను ఎంత దుర్మార్గంగా కిడ్నాప్ చేశారో సీసీటీవీ ఫుటేజే సాక్ష్యమని కొల్లు రవీంద్ర తెలిపారు. వల్లభనేని వంశీ అతని అనుచరుల మధ్య అతను లిఫ్ట్?లో చేతులు కట్టుకొని భయపడుతూ నిల్చున్నాడని చెప్పారు. చట్టం పరిధి నుంచి ఎవరూ తప్పించుకోలేరన్నారు. గన్నవరం పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయించారని, రౌడీలు, గూండాలను ఉసిగొల్పి పార్టీ ఆఫీసులపై దాడులు చేయించారని ఆరోపించారు. వారందరిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. : సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేశారనే వంశీని అరెస్ట్ చేశారని తెలిపారు. మరీ గన్నవరం పార్టీ కార్యాలయంపై విధ్వంసం వీడియోపై ఇప్పుడు వైఎస్ జగన్? మోహన్?రెడ్డి ఏం అంటారని ప్రశ్నించారు. పోలీసు అధికారులను బెదిరించేలా ఆయన మాటలు ఉన్నాయని విమర్శించారు. బెదిరించిన అందరిపైనా చర్యలు ఉంటాయని ఎవరినీ వదిలేది లేదని స్పష్టం చేశారు. కక్ష సాధింపు చర్యలు ఏమీ లేవని అలాంటి వాటికి తాము దూరమని కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు.

# నేటి నుంచి శ్రీశైలంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు

నంద్యాల :



ఏపీలోని శ్రీశైల మహా క్షేత్రంలో ఈ నెల 19వ తేది నుండి మార్చి 1వ తేది వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 11 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనున్న బ్రహ్మోత్సవాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. 22 వతేది టీటీడీ నుంచి స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. 23వతేది రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి, అమ్మవార్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

## త్వరలో అందుబాటులోకి క్యాన్సర్ టీకా: కేంద్రమంత్రి జాదవ్

ఢిల్లీ

ఈ టీకా వేసుకోవడానికి 9 నుండి 16 ఏళ్ల లోపు వయస్సు బాలికలు అర్హులని వెల్లడి

టీకాపై పరిశోధనలు పూర్తి కావొచ్చాయని, ట్రయల్స్ కొనసాగుతున్నాయని వివరణ

మహిళలను ప్రభావితం చేస్తున్న క్యాన్సర్‌ను ఎదుర్కొనేందుకు మరో ఐదారు నెలల్లో టీకా అందుబాటులోకి రానుందని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ వెల్లడించారు. అయితే, ఈ టీకా వేసుకోవడానికి 9 నుండి 16 ఏళ్ల లోపు వయస్సు ఉన్న బాలికలు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ టీకాపై పరిశోధనలు పూర్తి కావొచ్చాయని, ట్రయల్స్ కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

## జగన్ ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాల్సిందే.... ఏపీ పోలీసు అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం

నిప్పులు చెరిగారు. మళ్లీ వచ్చేది తమ ప్రభుత్వమేనని, పోలీసులు రిటైర్ అయినా సరే తీసుకువచ్చి బట్టలూడదీసి నిలబెడతామని జగన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగన్ వ్యాఖ్యలపై ఏపీ పోలీసు అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని జగన్ వ్యాఖ్యానించడం సరికాదని పోలీసు సంఘం నేతలు ఖండించారు. ఇప్పుడు రాష్ట్రంలో పనిచేస్తున్న పోలీసులు 8 నెలల కిందట గత ప్రభుత్వ హయాంలోనూ పనిచేసినవాళ్లేనన్న విషయాన్ని జగన్ గుర్తించాలని హితవు పలికారు. పోలీసు అధికారులు రిటైర్ అయిన తర్వాత కూడా వారిని తీసుకువచ్చి బట్టలూడదీసి నిలబెడతాననడం సమంజసమా అని ప్రశ్నించారు. జగన్ వ్యాఖ్యలు పోలీసుల మనోభావాలు దెబ్బతినేలా, బెదిరిస్తున్నట్టుగా ఉన్నాయని అన్నారు. ఏపీ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ, జగన్ బెదిరింపులు మానుకోవాలని హితవు పలికారు. జగన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటే గౌరవంగా ఉంటుందని అన్నారు. చట్టం, ధర్మం, న్యాయం, సత్యం అనే నాలుగు సింహాలకే సెల్యూట్ చేస్తారని... చట్టాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించని వారికి సెల్యూట్ చేయరని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారన్న విషయాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. జగన్ బెదిరింపు వ్యాఖ్యలు చూస్తుంటే ఆయనకు చట్టాలపై, ప్రజాస్వామ్యంపై ఏమాత్రం గౌరవం లేదన్న విషయం అర్థమవుతోందని శ్రీనివాసరావు విమర్శించారు. ఐదేళ్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇవాళ ఈ విధంగా మాట్లాడడం దురదృష్టకరమని అభివర్ణించారు. ఇలాంటి వ్యాఖ్యలతో ప్రజాస్వామ్యానికి ఏం సంకేతాలు ఇస్తున్నారని ప్రశ్నించారు. మీరే ఇలా మాట్లాడితే మీ కింద ఉండే వారు ఇంకెలా మాట్లాడతారని నిలదీశారు. జగన్ ఈ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాల్సిందేనని పోలీసు అధికారుల సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామని శ్రీనివాసరావు స్పష్టం చేశారు

# అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి డి-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)





అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఎన్టీఆర్ ఆసుపత్రిలోని డి-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితి, చికిత్సా విధానాల గురించి ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ కృష్ణ చైతన్య వివరించారు. జిల్లా ఎస్పీ డి-అడిక్షన్ సెంటర్‌లో అందిస్తున్న వైద్యం, సేవల గురించి తెలుసుకున్నారు. రోగులకు మరింత మెరుగైన చికిత్స అందించాల్సిందిగా డాక్టర్ కృష్ణ చైతన్య గారిని సూచించారు. అలాగే, స్వయంగా రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక చికిత్స పొందే బాధితుల గదిని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ శ్రీ ఎం.వి.కృష్ణ చైతన్య, అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ, అనకాపల్లి టౌన్ ఎస్ఐ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం





బుచ్చయ్య పేట ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

జాతీయ విద్యా విధానం 2020 లో భాగంగా నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం వడ్డాది కే ఏ డి జడ్పీ హైస్కూల్లో ఆరు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ పి.ఓ పుష్పా దేవి ఎం ఈ ఓ 2 బి కాశీ విశ్వేశ్వరరావు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 2020 బాల్య శిక్షణ విద్యకు అత్యధిక ప్రధాన్యత ఇస్తుందని ఈ శిక్షణ ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యమన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు ప్రీ ప్రైమరీ స్కూల్లో బోధించడానికి మూడు సంవత్సరాల కాలవ్యవధిలో 120 రోజులు జరుగనున్న జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కార్యకర్తలు అందరూ విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు మంగళవారం తెలుగు, గణితం బోధనపై అంగన్వాడీ కార్యకర్తలకు డిఆర్పీలకు శిక్షణ ఇచ్చారు. ప్రతి అంగన్వాడీ కార్యకర్తకు మూడు మూడు సంవత్సరాల కాలవ్యవధిలో 120 రోజులపాటు శిక్షణ పూర్తి చేసుకోవాలన్నారు అనంతరం ప్రభుత్వం నిర్వహించిన పరీక్షల్లో అర్హత సాధించిన కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలంలోని 64 మంది అంగన్వాడీ కార్యకర్తలు హాజరై శిక్షణ పొందుతున్న అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు పి వి శేషుబాబు సూపర్వైజర్లు రత్నం, సంతోషికుమారి, ఆర్ ఎన్ ప్రసాద్ డిఆర్పీలు దేగల నారాయణ, పివి నారాయణ ,శేషగిరిరావు , గోలుగొండ శ్రీనివాసరావు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనకాపల్లి ఎం.పీ సీ.ఎం రమేష్ పుట్టినరోజు సందర్భంగా అనకాపల్లి లో ఉచిత కంటి పరీక్షలు

అనకాపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

అనకాపల్లి పార్లమెంటు సభ్యులు, పార్లమెంటరీ రైల్వే బోర్డు స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ గారి జన్మదినం సందర్భంగా అనకాపల్లి పట్టణం, విజయరామరాజు పేటలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ %డ% ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మరియు మాజీ శాససభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆదేశాల మేరకు 82వ వార్డు టీడీపీ ఇంచార్జీ పొలారపు త్రినాధ్ మరియు 83వ వార్డు టీడీపీ ఇంచార్జీ బొద్దపు ప్రసాద్ గారు సహకారంతో సాయి రాజా వెల్ఫేర్ ట్రస్ట్ అనకాపల్లి, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం %డ% రాజా ఆప్టికల్స్ కంటి ఆసుపత్రి అనకాపల్లి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర గారు మరియు సీఎం రమేష్ గారి సోదరులు శ్రీ భాగ్య వర్ధన్ గారు కార్యాలయం ఇంచార్జీ విజయ్ గారు కలిసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో సాయి రాజా వెల్ఫేర్ ట్రస్ట్ కంటి డాక్టర్ పి.అరుణ కంటి పరీక్షలు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులను పంపిణి చేశారు. ఈ శిబిరంలో 90 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 25 మంది ఆపరేషన్ల కు ఎంపికయ్యారు. 40 మందికి కంటి అద్దాలు అవసరం గుర్తించి వారికి అనకాపల్లి రాజా ఆప్టికల్స్ అండ్ కంటి ఆసుపత్రిలో 50% రాయితీతో కంటి అద్దాలు అందజేస్తామని పూసర్ల రాజా తెలియజేశారు. ఆపరేషన్ అవసరమైన





వారికి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, విశాఖపట్నం లో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని రాజా ఆప్టికల్ అండ్ కంటి ఆసుపత్రి అధినేత పూసర్ల రాజా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి శ్రేణులు, గ్రామ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.




# తాళ్లపాలెం లో ఘనంగా ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు



కసింకోట ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు రైల్వే స్కాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ జన్మదిన%శీ% సందర్భంగా కశింకోట మండలం తాళ్లపాలెం రన్ వే 5 హెూటల్ దగ్గర బిజెపి, జనసేన, టిడిపి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూటమ నాయకులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ జన్మదినం వేడుకలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొనగంటి అప్పారావు బిజెపి మండల అధ్యక్షులు అప్పికొండ అప్పారావు టిడిపి మండల అధ్యక్షులు కాయల మురళీ ఉగ్గినపాలెం టిడిపి కలగ సోమేశ్వరరావు, కలగ గోవింద్ తాళ్లపాలెం జనసేన నాయకులు అయినాల నాయుడు,మండల మాజీ అధ్యక్షులు కరక సత్యనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి ఎం. చిరంజీవి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పలపు చిట్టిబాబు, బిజెపి యువమోర్చ ఉపాధ్యక్షులు కచ్చాల గణేష్ , అసెంబ్లీ సోషల్ మీడియా కో కన్వీనర్ పంచాడ గంగరాజు, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అందరు పాల్గొన్నారు.

# జాతీయ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ గవరపాలెం ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు

అనకాపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)





అనకాపల్లి పట్టణం జీవీఎంసీ గవరపాలేం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జాతీయ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు జాతీయ క్షయ నివారణ కార్ర్యక్రమంలో భాగంగా హెడ్ మాస్టర్ సూర్యనారాయణ,డాక్టర్ ఎం.ఏస్.వి.కే బాలాజీ ఆదేశాలతో డి. పి .సి అయ్యప్ప ఆధ్వర్యంలో క్షయ వ్యాధి పై విద్యార్దులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డి పి సి అయ్యప్ప మాట్లాడుతూ క్షయ వ్యాధి మైక్రో బ్యాక్టీరియా ట్యూబర్ కల్సేస్ అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చేందుందని తెలియచేశారు.రెండు వారాల మించిన దగ్గు సాయంత్రం పూట జ్వరం బరువు తగ్గిపోవటం ఆకలి మందగించటం తదితర లక్షణాలు వున్న వెంటనే దగ్గరలో వున్న పీ. హెచ్ సి, యు పి హెచ్ సి,సి హెచ్ సి లలో గళ్ళ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలియచేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి,డి పి ఏస్ రామకృష్ణ,ఎస్పీ ఏస్ పెంటయ్య, పిపిఎం ఏళ్లాజీ,ఎస్టి ఎల్ ఏస్ పద్మజ, టీ బీ హెచ్ వి లక్ష్మి ఆశ తదితరులు పాల్గొన్నారు




# అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

# మహిళల భద్రతకు ప్రాధాన్యత కల్పించాలి

**పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళల ఫిర్యాదుల పట్ల తక్షణమే చర్యలు చేపట్టాలన్న జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా ఐపీఎస్**





అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
మహిళా పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై అధికారులను సూచనలు చేశారు. మహిళల భద్రతకు ప్రాధాన్యత కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారి రక్షణకు భద్రత చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ – మహిళల భద్రతకు ప్రాధాన్యత కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, భద్రత చర్యలు చేపట్టాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను నియంత్రించుటలో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళలు, వారు చేసే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే మహిళలతో పోలీసు సిబ్బంది మర్యాదగా మాట్లాడాలని, వారు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని, వారి చెప్పే ఫిర్యాదులవట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా, విధిగా కళాశాలలు, పాఠశాలలను, మహిళలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను మహిళా పోలీసు సిబ్బంది సందర్శించి, వారికి రక్షణగా నిలిచే చట్టాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఆపద సమయంలో పోలీసుల సహాయం పొందే విధానం పట్ల అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్య కూడళ్లు, ఉన్నత పాఠశాలలు, కళాశాలలను, బస్టాండులు మరియు రైల్వే స్టేషన్ లను సందర్శించి ప్రజలు, మహిళలు, విద్యార్థినులతో మమేకమై, వారికి అర్ధమయ్యే రీతిలో మహిళల రక్షణకు బాసటగా నిలిచే చట్టాల పట్ల అవగాహన కల్పించాలని అధికారులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు. స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు.




ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఎస్సైలు యమునా, ఆలీ షరీఫ్ మరియు స్టేషన్ సిబ్బంది హాజరుగా ఉన్నారు.

# అత్యాచారం కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 3,00,000 జరిమానా విశాఖపట్నం పోక్సో కోర్టు తీర్పు

**బాధిత బాలికకు 10 లక్షల పరిహారం: పోక్సో కోర్టు తీర్పు**

**నిందితుడు: ఎర్ర నవీన్ (24 సంవత్సరాలు), నాయనమ్మ పాలెం గ్రామం, సబ్బవరం మండలం.**

అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
2019లో సబ్బవరం పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో నిందితుడైన ఎర్ర నవీన్‌కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ?3,00,000 జరిమానా విధిస్తూ విశాఖపట్నం పోక్సో కోర్టు తీర్పు వెల్లడించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 3 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ తెలిపారు.



కేసు వివరాలు:
జూలై 2019లో, బాధిత బాలిక పెందుర్తిలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. నిందితుడు ఎర్ర నవీన్, తన స్కూల్ స్నేహితురాలైన బాలికను ప్రేమిస్తున్నానని నమ్మించి, పెళ్లి చేసుకుంటానని మోసగించి అత్యాచారం చేసి గర్భవతిని చేశాడు. బాధితురాలు పెళ్లి చేసుకోమని నిందితుడిని కోరినా, అతను తిరస్కరించడంతో పాటు అతని తల్లిదండ్రులు కూడా మాకు సంబంధం లేదని చెప్పారు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, సబ్బవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

దర్యాప్తు తీర్పు: అప్పటి సబ్బవరం ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీలు కుమారస్వామి, శ్రీ మళ్ల మహేష్ ఆధ్వర్యంలో నిందితుడిని అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారు. విచారణ అనంతరం, విశాఖపట్నం పోక్సో కోర్టు న్యాయమూర్తి శ్రీమతి జి.ఆనందని గారు, నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ?3,00,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో 3 నెలల అదనపు సాధారణ జైలు శిక్ష విధించారు. బాధితురాలికి పరిహారం: గౌరవ న్యాయస్థానం, బాధిత బాలికకు ?10 లక్షల పరిహారం (?3 లక్షలు నిందితుడి నుండి, ?7 లక్షలు ప్రభుత్వ తరపున) అందజేయాలని తీర్పు ఇచ్చింది. పోలీసు చర్యలు అభినందనలు: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఈ కేసును ప్రాధాన్యతనిచ్చి దర్యాప్తు పూర్తి చేసి, నేరాభియోగ పత్రం సమర్పించి, కోర్టులో విచారణ త్వరగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. కోర్టు విచారణను వేగవంతం చేసి, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.వి.ఆర్.మూర్తి వాదనలు వినిపించారు. సబ్బవరం పోలీసులు, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది సమయానికి సాక్షులను కోర్టులో హాజరుపరిచారు. దీని ద్వారా నిందితుడికి కఠిన శిక్ష పడేలా దర్యాప్తు నిర్వహించిన అధికారులను, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.వి.ఆర్.మూర్తిని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు.

# అచ్యుతాపురం సెజ్లో మూతపడుతున్న ఫెర్రో పరిశ్రమలు

**రోడ్డున పడిన 500మంది కార్మికులు**

**సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన**

**ఆందోళనకు దిగిన కార్మికులు**

**నమ్మించి నట్టేట ముంచారంటూ ఆగ్రహం**

**ముందస్తు నోటీసు,బకాయి జీతాలు ఎందుకు ఇవ్వలేదని నిలదీత**

**ఈనెల 25న జీతాలు చెల్లిస్తామని యాజమాన్యం హామీ**

**తాత్కాలికంగా ఆందోళన విరమించిన కార్మికులు**

**పరిష్కరించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామన్న కార్మికులు**

**నమ్మించి నట్టేట ముంచారంటూ ఆగ్రహం**

**ముందస్తు నోటీసు, బకాయి జీతాలు ఎందుకు ఇవ్వలేదని నిలదీత**

**ఈనెల 25న జీతాలు చెల్లిస్తామని యాజమాన్యం హామీ**

**తాత్కాలికంగా ఆందోళన విరమించిన కార్మికులు**





అచ్యుతాపురం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
స్థానిక ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లోని రాజరాజేశ్వరి లలితా త్రిపుర సుందరి ఫెర్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం తమను నమ్మించి నట్టేట ముంచిందని కార్మికులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. మంగళవారం నుంచి కార్మికులు ఎవరూ విధులకు రావాల్సిన అవసరం లేదని యాజమాన్య ప్రతినిధులు ప్రకటించడంతో కార్మికులు సోమవారం ఆందోళనకు దిగారు. కర్మాగారంలో ఉత్పత్తి అయిన సరకును బయటకు తరలించే వరకు తమను బుజ్జగించిందని, ఇప్పుడు కంపెనీలో పనులు లేవంటూ మాయమాటలు చెబుతున్నదని ధ్వజమెత్తారు. ఇందుకు సంబంధించి పూర్వాపరాలిలా వున్నాయి. ప్రత్యేక ఆర్థిక మండలిలో రాజరాజేశ్వరి లలితా త్రిపుర సుందరి ఫెర్రో ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగారంలో సుమారు 550 ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారు. ఫెర్రో ఉత్పత్తుల ధరలు అంతర్జాతీయంగా పడిపోవడంతో, గత ప్రభుత్వం విద్యుత్ ప్రోత్సాహకాలు అందజేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో విద్యుత్ బకాయిలు పేరుకుపోవడంతో జనవరి 23న ఈపీడీసీఎల్ అధికారులు, ఈ కర్మాగారానికి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీంతో కర్మాగారంలో ఉత్పత్తి నిలిచిపోయింది. కార్మికులకు పనిలేకుండా పోయింది. విద్యుత్ బకాయిలు చెల్లించి ఉత్పత్తిని పునరుద్ధరిస్తామని యాజమాన్యం చెప్పింది. అనంతరం కంపెనీ యాజమాన్యం.. ముడిసరకుతో పాటు ఫెర్రో ఉత్పత్తులను కంటైనర్ల ద్వారా బయటకు తరలించడం ప్రారంభించింది. ఈ విషయం ఆలస్యంగా తెలుసుకున్న కార్మికులు ఈ నెల నాలుగో తేదీన కంపెనీకి వచ్చి ఆందోళనకు దిగారు. కంటైనర్లు కర్మాగారంలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. జీతాల బకాయిలు ఇవ్వకుండా, కర్మాగారం మూసేస్తున్నామని చెప్పకుండా.. గుట్టుచప్పుడు కాకుండా కర్మాగారంలో ఉన్న ముడిసరకుతోపాటు ఫెర్రో ఉత్పత్తులను ఎలా తరలిస్తారంటూ యాజమాన్య ప్రతినిధులపై మండిపడ్డారు. దీంతో కంగుతిన్న యాజమాన్యం.. “కర్మాగారం మూసేస్తామని ఎవరు చెప్పారు? చట్టప్రకారం కార్మికులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఎలా మూసేస్తాం? ఉత్పత్తయిన ఫెర్రోను మాత్రమే బయటకు పంపుతున్నాం. కార్మికులు యథావిధిగా విధులకు హాజరు కావచ్చు” అని చెప్పారు. దీంతో శాంతించిన కార్మికులు అప్పటి నుంచి విధులకు హాజరవుతున్నారు. కానీ యాజమాన్యం కర్మాగారంలో క్యాంటీన్‌ను మూసివేసింది. తర్వాత ఉద్యోగులను తీసుకువచ్చి, తిరిగి తీసుకెళ్లే బస్సులను ఆపేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం నుంచి ఎవరూ విధులకు రావద్దంటూ యాజమాన్యం సోమవారం ప్రకటించింది. దీంతో తాము మోసపోయామని గ్రహించిన కార్మికులు ఆందోళనకు దిగారు. ముందస్తు నోటీసు ఇవ్వకుండా, రెండు నెలల బకాయి జీతాలు చెల్లించకుండా విధులకు రావద్దంటే ఎలా అని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో దిగివచ్చిన యాజమాన్యం.. ఈనెల 25న జీతాలు చెల్లిస్తామని చెప్పడంతో కార్మికులు ఆందోళనను తాత్కాలికంగా విరమించారు.



# మునగపాకలో ఘనంగా ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు

మునగపాక
( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం అనకావల్లి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు మరియు రైల్వే బోర్డు స్టాండింగ్ కమిటీ





చైర్మన్ సీఎం రమేష్ జన్మదినం వేడుకలు మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎంపీ సీఎం రమేష్ అభిమానులు కార్యకర్తలు



సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం మండల ఐటీడీపీ ఇన్చార్జ్ శరగడం యోగి నాగేశ్వరరావు మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఆడారి జనార్ధన్ బొడ్డేడ అప్పలనాయుడు సూరిశెట్టి శివాజీ పోలమరశెట్టి మురళి కాండ్రేగుల నాగేంద్ర మొల్లేటి నారాయణరావు మొల్లేటి ఆనంద్ మొల్లేటి గణేష్ పెతకం శెట్టి రాజు గోసాల గోవింద్ పోలమర శెట్టి నాగు పల్లె నర్సింగ్ రావు కొయ్య శేష ప్రభ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# అనకాపల్లి పార్లమెంటు పరిధిలో ఘనంగా ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు

## పార్లమెంటులోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంపీ సీఎం రమేష్ జన్మదినం సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు

అనకాపల్లి( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

















అనకాపల్లి పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో బిజెపి హెూమోర్చ అధ్యక్షులు గేదెల స్వరూప్ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల్లో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి దాడి రత్నాకర్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.అనకాపల్లి బిజెపి యువ మోర్చా నాయకులు గేదెల స్వరూప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 60 కేజీల భారీ కేక్ ను కటింగ్ చేశారు. ఈ సందర్భంగా మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు.

అనంతరం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు.

ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం నాగులపల్లి తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం , మునగపాక మండల ఐటీడీపీ అధ్యక్షులు సరడం యోగి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సిఎం రమేష్ పుట్టినరోజు సందర్భంగా చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు హైదరాబాద్లోని ఆయన స్వగృహంలో మంగళవారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రమేష్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని భగవంతుని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు నియోజకవర్గ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అనకాపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కే కే వి నారాయణరావు ఆధ్వర్యంలో ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి పట్టణం వేల్పులి వీధిలోని శిరిడి సాయినాధుని ఆలయంలో ఎంపీ సీఎం రమేష్ పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనకాపల్లి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ బొడ్డేడ నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు ఆలయాల్లో ఎంపీ సీఎం రమేష్ పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పేలా గోవింద్ సత్యనారాయణ ఆదేశం మేరకు ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కటింగ్ నిర్వహించారు.




# పోలింగ్ అధికారులకు తొలివిడత శిక్షణ

అనకాపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)





ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఈ నెల 27వ తేదీన జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు తొలి విడత శిక్షణ తరగతులను మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ద్వైవార్షిక ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికల కొరకు నియమించబడిన పీఓలు, ఏపీఓలు పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగు నిర్వహించాలని తెలిపారు. శిక్షణ సమయంలో ఎన్నికల ప్రక్రియను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఎటువంటి సందేహాలు ఉన్నా, వాటిని వెంటనే అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. సాదారణ ఎన్నికలకు భిన్నంగా బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహణలో వ్యవధి ఎక్కువగా పట్టే అవకాశం ఉన్నందున ఓపిగ్గా, సంయమనం పాటిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. చిన్నపాటి తప్పిదానికి కూడా తావులేకుండా పోలింగ్ ప్రక్రియ జరిగేలా విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగు ప్రక్రియ బాద్యత మొత్తం ప్రిసైడింగు అధికారిదేనని, డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నిర్దేశించిన రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగు కేంద్రంలో సిబ్బంది వారికి కేటాయించిన విదులను సక్రమంగా నిర్వహించాలని, ఓటరు గుర్తింపు, నమోదు, సిరామార్కు, బ్యాలెట్ పేపరు అందజేయడం, తిరిగి తీసుకోవడం వంటి పనులు క్రమపద్ధతిలో నిర్వహించాలని తెలిపారు. ఓటరు ఓటు వేయుటకు పోలింగు సామగ్రితోపాటు అందజేసిన పెన్ను మాత్రమే వినియోగించాలని జిల్లా కలెక్టరు తెలిపారు.

జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ట్రైనింగ్ ప్రోగ్రాం అధికారులు డి.పి.ఆర్.సి. జిల్లా కోర్డినేటరు నాగలక్ష్మి, సివిల్ సప్లయి జిల్లా మేనేజరు పి.జయంతి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల సెక్షను సూపరింటెండెంటు ఎస్.వి.ఎస్.ఎస్. నాయుడు, డిప్యూటీ తహశీల్దారు పి. అరుణ చంద్ర ఎన్నికల నిబంధనలు మరియు పోలింగు విధానం, బ్యాలెట్ బాక్సులు నిర్వహణపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

# బి.ఆర్.టి కాలనీ నల్లమారమ్మ అమ్మవారిని దర్శించుకున్న గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర

అనకాపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)




అనకాపల్లి మండలం రామాపురం, బి.ఆర్.టీ కాలనీ, రాంబద్రపురం,గ్రామాల్లో ఎంతో ప్రత్యేక గాంచిన శ్రీశ్రీశ్రీ నల్లమారమ్మ తల్లి పండగ మహెూత్సవం సందర్భంగా అమ్మవారిని రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర దర్శించుకొనీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ ప్రజలందరికీ శ్రీ నల్లమారమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని పండగను కమిటీ వారు అధికారులు స్థానిక ప్రజలు అందరూ సహకారంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా విజయవంతం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులు కోన శీను, మళ్ళ శ్రీనివాసరావు, షేక్ జిలాని, కోయిలాడ శివాజీ, మేడేపల్లి పాపారావు, మురుగుతి శ్రీనివాసరావు, జ్యోతుల గణేష్, పోలమేర మణి, దొడ్డి వెంకటరావు, మళ్ళ హరీష్, కుమార్, మళ్ళ అప్పారావు, కాంద్రేకుల కిరణ్, పెంట కృష్ణ, పైలా గోపి, ఎస్. భానుచందర్ (అఖి), జొన్నాడ సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# రైతులు పంట వివరాలను ఈ-పంట "యాప్"లో నమోదు చెయ్యాలి : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

కె.కోటపాడు( పబ్లిక్ రూల్ ప్రతినిధి)









రైతుల పంట వివరాలను ఈ-పంట "యాప్"లో నమోదు చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను అదేశించారు. మంగళవారం సాయంత్రం కె. కోటపాడు మండలం మేడిచర్ల గ్రామంలో పలు ఉద్యానవన పంటలను ఆమె పరిశీలించారు. ఈ-పంట పరిశీలనలో భాగంగా మొబైల్స్ వెలుతురులో ఇదే గ్రామానికి చెందిన రైతు రొంగలి దేముడుకు చెందిన మినుము పంటను పరిశీలించారు. పంట నమోదు వివరాలను ఈ-పంట "యాప్" లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.మోహన్ రావు కలెక్టర్ కు వివరించారు. పంటను-భూమిని చెక్ చేసే నిమిత్తం రైతు దేముడుతో కలెక్టర్ ఫోటో తీసుకొని అప్ లోడ్ చేశారు. వివరాలు సరిపోవడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆ పరిసర భూముల్లో సాగులోఉన్న పిల్లిపెసర, జనుము పంటలను గురించి డి.ఎ.ఒ.మోహన్ రావు కలెక్టర్ కు వివరించారు. పెట్టుబడి, దిగుబడి, రైతులకు ఇచ్చే రాయితీ తదితర వివరాలను కలెక్టర్ అడుగగా జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు. రైతులతో పంటల గురించి ఆమె మాట్లాడారు. వ్యవసాయ అధికారులు పనితీరుపై కలెక్టర్ విజయకృష్ణన్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కె కోటపాడు తహసీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీఓ సాంబశివరావు, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, ఏఈఓ లైలాదేవి, వి.ఎ.ఎ.హరీష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటు దారుణకి సకాలంలో వైద్య సేవలు అందించిన అయినవిల్లి వైద్యాధికారి మంగాదేవి.

అమలాపురం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం గ్రామస్తుడు మేడిశెట్టి రామకృష్ణ కి పొలం వద్ద త్రాచుపాము కాటుకు గురైనాడు. సాయంత్రము 5 గంటల సమయంలో సంఘటన జరిగిన వెంటనే అయినవిల్లి పిహెచ్ఈకి వీరవల్లిపాలెం గ్రామ సర్పంచ్ సలాది బుచ్చిరాజు, పంచాయతీ సభ్యుడు సుంకర నరసింహామూర్తి పాము కాటు వ్యక్తిని ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. వెంటనే అయినవిల్లి పీహెచ్ వైద్యాధికారి మంగాదేవి వైద్య సేవలు అందించి పాము కాటు వ్యక్తి యొక్క ప్రాణాన్ని కాపాడినారు. సమయపాలన కన్నా వైద్య సేవ ముఖ్యమని నమ్మిన వైద్యాధికారి మంగాదేవి. ముఖ్యంగా అయినవిల్లి వైద్యాధికారి మంగాదేవి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పాము కాటు వేసిన రామకృష్ణకు ధైర్యం చెప్పి సకాలంలో వైద్యం సేవలు అందించి పాముకాటుదారునికి వైద్య సేవలు అందించి, మరింత మెరుగైన వైద్య సేవలు అందించుటకు అమలాపురం ఏరియా ఆసుపత్రులకు పాముకాటు వేసిన రామకృష్ణను తరలించారు

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

## ఎమ్మెల్యే సత్యానందరావు,వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్



కొత్తపేట ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ గణేష్ కుమార్ పాల్గొన్నారు.కొత్తపేట మండలం పలివెల గ్రామంలో పంచాయితీ కార్యాలయం,ఉన్నత పాఠశాలలో మరియు గ్రామంలోని పట్టభద్రుల వద్దకు వెళ్లి తమ ఓటును కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు.అలాగే కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను,పంచాయితీ అధికారులను, సిబ్బందిని మరియు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలోని ఉద్యోగులను కలసి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం వాడపాలెం గ్రామంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సత్యానందరావు,వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ గణేష్ కుమార్ పాల్గొన్నారు. గ్రామంలో పట్టభద్రుల ఇంటింటికీ తిరిగి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని సత్యానందరావు కోరారు.ఈ కార్యక్రమంలో వాసురెడ్డి రాంబాబు,పి సత్యవతి,కంఠంశెట్టి శ్రీనివాస్,పాలూరి సత్యానందం,బండారు బుల్లితాత, చవల జగన్నాధం,మిద్దె ఆదినారాయణ,ముత్యాల బాబ్జి,ధరణాల రామకృష్ణ,బూసి జయలక్ష్మి భాస్కరరావు,విల్లా మారుతీ,చిక్కట్ల అబ్బు, సదే శ్రీనివాస్,వాసంశెట్టి సత్యనారాయణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ఎన్నికల ప్రచారం

## - ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి పేరా బత్తులను గెలిపించండి

## - టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి పెదపూడి శ్రీనివాస్

అంబాజీపేట,





ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు ఖాయమని పట్టభద్రులంత పేరబత్తుల రాజశేఖర్ ని ఆశీర్వదిస్తున్నారని ఎన్నికల ప్రచారం నిమిత్తం తెలుగుదేశం పార్టీ నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర సీనియర్ నాయకులు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు అన్నారు.ఆయన ఆధ్వర్యంలో డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం మాచవరం గ్రామంలో సత్యతేజ విద్యానికేతన్ కాన్వెంట్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టబద్రుల ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెచ్చేట్టి హరిబాబు చిక్కం పల్లంరాజు మోకా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నన్నయ వర్సిటీ వీసీ గా ప్రసన్నశ్రీ

రాజమహేంద్రవరం:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ నూతన వైస్ ఛాన్సలర్ గా ప్రొఫెసర్ సత్తుపాటి ప్రసన్నశ్రీ ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రసన్నశ్రీ ప్రస్తుతం ఆంధ్ర యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అంతరించిపోతున్న గిరిజన భాషలను కాపాడుకునేందుకు విశేష కృషి చేసి భగత, గదభ, కొలామి, కొండ దొర వంటి 19 గిరిజన భాషలకు లిపి రూపొందించిన తొలి మహిళామూర్తిగా ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ నిలిచారు. 2022 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా నారీశక్తి పురస్కారాన్ని అందుకున్నారు. 38 సంవత్సరాల బోధనా అనుభవంలో ఎన్నో భాషా, సాహిత్య సంస్కరణలకు కృషి చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 10 సెమినార్లు నిర్వహించి, 60 సెమినార్లుకు హాజరయ్యారు. 125 పరిశోధన వ్యాసాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రచురించబడ్డాయి. ప్రసన్నశ్రీ చేసిన సేవలకు నిదర్శనంగా బెస్ట్ టీచర్ అవార్డ్స్, బెస్ట్ ఉమెన్ స్పీకర్ అవార్డు, గిరిజన అరక బ్రహ్మ, దళిత సాహిత్య అకాడమి అవార్డు, ఉమెన్ అచీవర్స్ అవార్డు, నారీశక్తి అవార్డు, ఇండియన్ ఇండిగేనోస్ స్క్రిప్టేర్ అవార్డు వంటి జాతీయ, అంతర్జాతీయ అవార్డులు ఆమెకు లభించాయి. విద్యావేత్తగా, సాహిత్యవేత్తగా, పరిశోధకురాలిగా, సెమినార్స్, వర్క్ షాప్స్, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తూ నిత్య భాషా, సాహిత్య అభివృద్ధికి కృషి చేస్తున్న ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ ని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ గా నియమించడం మంచి పరిణామని మేధావులు పేర్కొన్నారు.

# ఏపీలో వేలానికి 905 టన్నుల ఎర్రచందనం

విజయవాడ : ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



ఏపీ రాష్ట్రంలో 21వ విడత ఎర్రచందనం వేలానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. మొత్తం 905.671టన్నుల ఎర్ర చందనాన్ని విక్రయించటం కోసం గ్లోబల్ ఈటెండర్లు పిలవటానికి అనుమతిచ్చింది. ఏ, బీ, సీ గ్రేడుల సరుకు మొత్తాన్ని మూడు దశల్లో వేలం వేయనుంది. ఫిబ్రవరి 28న తొలిదశ, మార్చి 6న రెండోదశ, మార్చి 13న మూడోదశ వేలం వేయనుంది. ఈమేరకు అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంత రాము ఉత్తర్వులును జారీచేశారు.

# విలేకరులపై దాడులు చేయడం కరెక్ట్ కాదు.

## దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## సర్వస్వం త్యాగం చేసి సమాజం కోసం పనిచేసే విలేకరులపై బెదిరింపులు తగదు

## వ్యతిరేక వార్తలు రాస్తే ప్రజాస్వామ్య బద్ధంగా ఖండించాలి తప్ప దాడులు సరికాదు

## ఫోర్త్ ఎస్టేట్ గొంతు నొక్కాలనుకోవడం మూర?త్వమే

## ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు జర్నలిస్టులపై దాడులు చేయకుండా క్యాడర్‌ను అదుపులో ఉంచాలి.

## పార్వతీపురం జర్నలిస్ట్ ఫొరం ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు

పార్వతీపురం **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

జర్నలిస్టులపై దాడులు కరెక్ట్ కాదని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్వతీపురం జర్నలిస్ట్ ఫొరం ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు అన్నారు. మక్కువ ప్రజాశక్తి విలేఖరి రామారావుపై టిడిపి నాయకుడి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్ గా పేర్కొన్న జర్నలిజం గొంతు నొక్కాలనుకోవడం మూర?త్వమే అన్నారు. విలేకరులపై భౌతిక దాడులు, బెదిరింపులకు పాల్పడిన వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలన్నారు. కూటమి పాలన వచ్చాక జిల్లాలో జర్నలిస్టులకు బెదిరింపులు ఎక్కువయ్యాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు దీనిపై దృష్టి సారించి క్యాడర్ ను అదుపులో ఉంచాలన్నారు. ప్రజాస్వామ్య మనుగడకు మూలాధారమైన పత్రికా వ్యవస్థపై దాడి సమంజసం కాదని అన్నారు. వ్యతిరేక వార్తలు రాసినప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా దానికి వివరణ ఇవ్వాలని, లేదా ప్రకటన ద్వారా ఖండించాలన్నారు. లేదంటే న్యాయపరంగా చర్యలు తీసుకోవాలి తప్ప భౌతిక దాడులు సరైన మార్గం కాదని అన్నారు. ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటివని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలు చోటు చేసుకునేటప్పుడు చట్టం మేల్కొని, అవతలి వారు ఎంతటి వారైనా చట్ట ప్రకారం శిక్షించాలన్నారు. ఆదాయం లేకపోయినా కుటుంబాలను పక్కనపెట్టి రాత్రి పగలు, ఎండా వాన అనకుండా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే విలేకరులపై దాడులు ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. తక్షణమే దాడి చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తగు చర్యలు చేసుకోవాలని కోరారు.



# బెదిరింపులతో జర్నలిస్టులను లొంగ తీసుకోలేరు.

## సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు.

సాలూరు /పాచిపెంట**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

విలేకరులపై దాడులు చేతకానితనం తప్ప మరొకటి కాదు సమాజంలో సమస్యలను వెలికి తీసి అవినీతిని వెలికి తీసి ప్రజలను చైతన్యవంతం చేయడంలో చాలా కీలకపాత్ర వహిస్తున్న విలేకరులపై తరచూ దాడులు జరుగుతూనే ఉన్నాయని ఇటువంటి పరిస్థితులు చాలా దురదృష్టకరమని పాచిపెంట మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ వద్ద జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ మక్కువ మండలం లో ప్రజాశక్తి విలేకరి రామారావుపై దాడి చేయడంతో పాటు చంపేస్తామని బెదిరించడం దుర్మార్గమని పేర్కొన్నారు నిజాలను నిర్మొహమాటంగా రాసిన నిజాయితీగా పనిచేసినటువంటి విలేకరులకు ఎప్పుడు ఇటువంటి దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇటువంటి బెదిరింపులతో విలేకరుల స్వతంత్రతను గాని దెబ్బతీయాలని చూస్తే అది వారికి సాధ్యం కాదని ఎవరు ప్రభుత్వంలో ఉన్న నిమిత్తం లేకుండా విధానాలు ప్రాతిపదికన నిజాలను నిర్భయంగా రాసిన విలేకరులు తరచూ ఇటువంటి ఇబ్బందులకు గురికాక తప్పడం లేదని ఇటువంటి వారిపై చట్టపరమైనటువంటి శిక్ష విధించే విధంగా చేస్తే భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరగకుండా ఆగుతాయని అన్నారు జర్నలిస్టులంతా జర్నలిస్ట్ సంఘాలన్నీ ఐక్యంగా పోరాడాలని సమాజ శ్రేయస్సు కోసం వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై దాడులు సరికాదని దాడి చేసిన వేణుగోపాల్ నాయుడు ను వెంటనే అరెస్టు చేయాలని. జర్నలిస్టులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మంత్రి సంధ్యారాణి గారు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు జర్నలిస్టులపై దాడులు పత్రికా స్వేచ్ఛను హరించడమే అవుతుందని పోలీసులు వెంటనే వేణుగోపాల్ నాయుడును అరెస్టు చేయాలని ప్రజలంతా జర్నలిస్టులకు అండగా ఉంటారని భవిష్యత్తులో ఇటువంటి వారిపైన చర్యలు తీసుకోపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు ఎంతో ఉన్నత చదువులు చదువుకొని ప్రజా శ్రేయస్సు కోసం సమాజంలో సమస్యలు వెలికి తీసి తన జీవితమంతా జర్నలిజానికి అంకితం చేసినటువంటి వారిని అవమానించడం అసభ్యకరంగా మాట్లాడడం బెదిరించడం సరైంది కాదని చట్టాలు పగడ్బందీగా అమలు చేసి వారికి అండగా నిలవాలని మంత్రి గారు దీనికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని జర్నలిస్టులకు ప్రజలంతా అండగా ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆటో కార్మిక సంఘం నాయకులు ఏ శ్రీనివాస్ లంక తవుడు తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టులపై దాడులు జరగకుండా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ గారు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.



# వేటగానివలస పిడి కేశవరావు జాతీయస్థాయి సివిల్ సర్వీస్ పరుగు పందానికి ఎంపిక

## హర్షం వ్యక్తం చేసిన జిల్లా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ మంతిని వాసుదేవరావు నాయుడు.

పార్వతీపురం /సాలూరు. **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

పార్వతీపురం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలో గల పాచిపెంట మండలం వేటగాని వలస గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల వ్యాయామ సంచాలకులు పి కేశవరావు జాతీయస్థాయి సివిల్ సర్వీస్ పురుషుల అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ 2024- 25 లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి 200 మీటర్లు పరుగు పందెం మరియు రిలే పరుగు పందెంలో జాతీయస్థాయి పోటీలలో పాల్గొనున్నారు. అని మన్యం జిల్లా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎం వాసుదేవరావు నాయుడు తెలియజేశారు.రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ పోటీలు నవంబర్ 6 మరియు 7వ తేదీల్లో విజయవాడలో గల ఇందిరాగాంధీ మునిసిపల్ క్రీడా ప్రాంగణంలో జరిగిన పోటీలలో 200 మీటర్లు పరుగు పందెం లో బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక ఇవ్వడం జరిగిందన్నారు.కావున జాతీయ స్థాయి పోటీలు ఈనెల 19 నుండి 21 వరకు పంజాబ్ రాష్ట్రంలో గల చండీగర్ లో జరగనున్నవి పై పోటీలలో పాల్గొనుటకు అనుమతు ఉత్తర్వులు శ్రీ ప్రాజెక్ట్ అధికారి అసుతోస్ శ్రీ వాత్సవ మరియు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పి కృష్ణవేణి గారు జారీ చేసినారు. దేశంలో సివిల్ సర్వీస్ ఉద్యోగులు పాల్గొనే అత్యున్నతమైన క్రీడా పోటీలలో పాల్గొనేందుకు వెళ్తున్న నాకు ఎంతో ఆనందంగా ఉందని కేశవరావు తెలియజేశారు. ఈయన ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుల్ల వెంకట నాయుడు.తోటి ఉపాధ్యాయులు మన్యం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు. పిడి కేశ్వరావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ సివిల్ సర్వీస్ పరుగు పందెం విభాగంలో కూడా మంచి ప్రతిభను చూపించి విజయ దుందుబి మోగించి మరింత మంచి పేరు ప్రఖ్యాతలను పార్వతీపురం గిరిజన అభివృద్ధి సంస్థకు తేవాలని వారు ఆకాంక్షించారు




# శ్రీ శ్యామలాంబ అమ్మవారి సిరిమాను చెట్టుకు ప్రత్యేక పూజలు చేసిన మంత్రి సంధ్యారాణి.

సాలూరు. **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



. సాలూరు పట్టణంలో 14 సంవత్సరాల విరామం తర్వాత శ్రీ శ్రీ శ్యామలంబ అమ్మవారి పండుగ ఘనంగా నిర్వహించబడుతోంది. మే 18, 19, 20 తేదీల్లో జరుగుతున్న ఈ మహోత్సవంలో ఆలయ పూజారి ధ్యానం ద్వారా అమ్మవారిని దర్శించి, అమ్మవారి ఆదేశానుసారం ప్రత్యేకమైన చెట్టును ఎంపిక చేశారు.

ఈ పవిత్ర చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు గిరిజన సంక్షేమ, మహిళా %డ% శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గారు స్వయంగా విచ్చేశారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్. అప్పారావు సభ్యులు, భక్తులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ప్రత్యేక ఘట్టాన్ని వీక్షించారు.

# శ్రీరామ సప్తహం మహోత్సవంలో భాగంగా అన్న సమారాధన

ఆలమూరు **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



ఆలమూరు మండలం కలవచర్ల గ్రామంలో శ్రీరామ సప్తహం మహోత్సవ కార్యక్రమం ఎంతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సప్తాహ మహోత్సవం తృతీయ సంవత్సరం కారణంగా భారీ అన్నసమారాధన కార్యక్రమం కమిటీ వారు ఏర్పాటు చేయడం జరిగింది. 02-02-2052 నుండి 08-02-2025 తేదీ వరకు ఏకధాటిగా ఏడు రోజులు భజన కార్యక్రమాన్ని నిర్వహించారు దీనిలో భాగంగా వేకువజామున మేలుకొలుపు సేవ రాత్రివేళ శ్రీ స్వామివారి పవలింపు సేవ పూజారి కార్యక్రమాలని ఘనంగా నిర్వహించారు. కమిటీ వారు మాట్లాడుతూ వరుసగా మూడు సంవత్సరాలు ఈ సప్తహం మహోత్సవ కార్యక్రమం నిర్వహించామని తృతీయ సంవత్సరం కారణంగా భారీ అన్నసమారాధన ఈరోజు మంగళవారం నిర్వహించారు. మహోత్సవానికి సహకరించిన దాతలకు గ్రామస్తులకు కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ అన్నదాన కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామ ప్రజలు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వైభవంగా ముసలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

ఆలమూరు **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



ఆలమూరు మండలంలోని పెనికేరు గ్రామంలో కొలువు తీరిన శ్రీపుంతలో ముసలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.తీర్థ మహోత్సవంలో కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు మంగళవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముందుగా శెట్టిబలిజ సంఘం పెద్దలు, కమిటీ సభ్యులు సత్యానందరావుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామ శ్రేయస్సు కోరుతూ ప్రతి సంవత్సరం అమ్మవారి జాతర తీర్థ మహోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న శెట్టిబలిజ సంఘ సభ్యులను, యువకులను, కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# యువతిపై ప్రేమన్మాది యాసిడ్ దాడికి నిరసన కార్యక్రమం చేపట్టిన స్ఫూర్తి మహిళా మండలి డైరెక్టర్ రాధా.

సాలూరు**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



.స్ఫూర్తి మహిళా మండలి డైరెక్టర్ బలగ రాధ ఆధ్వర్యంలో మూడో వార్డు గుమడంలో అన్నమయ్య జిల్లాలో యువతిపై జరిగిన యాసిడ్ దాడిని ఖండిస్తూ మహిళలంతా క్యాండిల్స్ తో ర్యాలీ చేస్తూ నిరసన తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బలగరాద మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో యువతిపై యాసిడ్ తో దాడికి పాల్పడి పాల్పడడం అమానవీయ చర్యని అలాంటి ప్రేమ ఉన్మాదిని ఉరితీసి ఆడపిల్లలకు మహిళలకు న్యాయం చేయాలని కోరారు దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా మహిళలపై లైంగిక దాడులు అత్యాచారాలు లైంగిక వేధింపులు హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని వీటిపై ప్రభుత్వం స్పందించి మహిళలపై దుశ్చర్యలకు దాడులకు పాల్పడిన దుర్మార్గంలో కఠినంగా శిక్షించి మహిళలకు న్యాయం చేయాలని అంతేకాకుండా గృహంస కూడా పాల్పడిన వాడిని కూడా పఠినంగా శిక్షించకుండా కౌన్సిలింగ్ కేసు కింద 498 సెక్షన్ బలహీనం చేయడం అన్యాయమని ఆరోపించారు అంతేకాకుండా చట్టాలను సెక్షన్ను బలోపేతం చేసి మహిళలకు బాలికలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె అర్థించారు ఈ కార్యక్రమంలో స్ఫూర్తి మహిళ మండలి మహిళలు పాల్గొన్నారు

## ఈ క్రాప్ పంట దిగుబడి పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

### . ఆనందం వ్యక్తం చేసిన రైతులు



కె. కోటపాడు: ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**) ఈ క్రాప్ పోర్టల్ లో ప్రతి రైతు నమోదు కావాలని ఎరువులు ఇతర రైతు సౌకర్యాలు రాయితీ పై పొందాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ కోరారు. మంగళవారం రాత్రి ఆమె మండలంలోని మేడిచర్ల గ్రామంలో మినప పంట పొలాలను సందర్శించారు. పంట దిగుబడిని వివరాలను రైతులను వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు అధికారులు ఇచ్చిన సమాధానంతో సంతృప్తి చెందిన జిల్లా కలెక్టర్ అధికారులను అభినందించారు. రాత్రివేళ పొలంలో వెళ్తూ పిల్లి పెసర పంటను పరిశీలించి పంట వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయదారులకు రాయితీపై విత్తనాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. చీకటి పడిన వేళ పంట పొలాలను సందర్శించిన కలెక్టర్ ను చూసి రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి మోహనరావు, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, ఇన్చార్జి తహసిల్దార్ డి రమేష్ బాబు, ఎంపీడీవో సాంబశివరావు, ఈవో పి ఆర్ డి. రమణి, మేడిచర్ల వ్యవసాయ శాఖ అధికారి హరీష్, లైలా దేవి, మండల విద్యాశాఖ అధికారులు డివిడి ప్రసాదు సత్యనారాయణ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ సీఎం రమేష్ జన్మదినం రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ.



కె.కోటపాడు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**) అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సి.ఎం.రమేష్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఇక్కడి 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో మండల బి.జె.పి.ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మండల బీజేపీ అధ్యక్షురాలు పైలా అమ్మాజీ ఆధ్వర్యంలో సీనియర్ బిజెపి నాయకులు, డి.సి.సి.బి. మాజీ డైరెక్టరు చల్లా సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా జరిగిన ఈ వితరణ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డి రమా, నాయకులు కొట్టాన ఈశ్వరరావు, దొగ్గ ఈశ్వరప్రసాద్(సూర్యవంశీ),జనపరెడ్డి సూర్యనారాయణ, బండారు సత్యనారాయణపాత్రుడు, శరగడం సన్యాసినాయుడు, లెక్కల ఈశ్వరరావు, కూండ్రపు గంగునాయుడు, ఇమంది సన్యాశిరావు, సబ్బవరపు శివ తదితరులు పాల్గొన్నారు.

## "సంఘమిత్ర" ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం.

### 24 మంది కంటి రోగులు శస్త్ర చికిత్సకు ఎంపిక



కె. కోటపాడు: ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మరియు ఎల్. వి. ప్రసాద్ హాస్పటల్( విశాఖపట్నం) వారి ఆధ్వర్యంలో కింతాడ శివారు గొల్లలపాలెం గ్రామం లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర క్యాంపు కో.. ఆర్డినేటర్ ఆర్. స్వాములు, డా. యు. సాయికుమార్, డా. బి. వైష్ణవి, పి. గీతాశ్రీ వి టి ఆర్ . లక్ష్మణ సాయి వి. టి, ఫీల్డ్ కో ఆర్డినేటర్స్ సంతోషి, గాంధీ పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరం నిర్వహణ లో సంఘ సభ్యులు కన్నూరు అప్పలనాయుడు తో పాటు గొల్లలపాలెం గ్రామానికి చెందిన యువత పల్ల శ్రీను, రాజు, మంగరాజు, కృష్ణ, రావుల నాయుడు, రమణ, లక్ష్మణ, శ్రీరామ్, రఘు, యస్వంత్,ఆగం శ్రీను, పల్ల పెద శ్రీను, చిన్న, సాయి, గంగునాయుడు మొదలైన వారు శిబిర నిర్వహణకు పూర్తి సహాయ, సహకారాలు అందించినందుకు సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రధాన కార్యదర్శి బొంతు మంగపతి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సుమారు 108 మంది పరీక్షలు కు హాజరు కాగా అందులో 24 మంది ఆపరేషన్ కు ఎంపిక చేసామని ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ సిబ్బంది తెలిపారు.

## విద్యాభివృద్ధి దిశగా అంగన్వాడీలు



కె.కోటపాడు, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**) విద్యాభివృద్ధి దిశగా అంగనవాడిలను అభివృద్ధిపరిచేందుకు ప్రభుత్వ కృషి చేస్తుందని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో అంగన్వాడి కార్యకర్తలకు విద్యాశాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ముందుగా శిక్షణ తరగతులు జ్యోతి ప్రజ్వలనతో ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మంగతాయారు, ఎంఈఓ సత్యనారాయణలు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలు ఈ దశనుండే వాల్లో విద్యాభివృద్ధి పెంపొందించేందుకు ప్రభుత్వం శిక్షణ చేపడుతుందని, దీని కనుగుణంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ , ఉపాధ్యాయులు ఇచ్చే సూచనల ద్వారా అంగనవాడి కార్యకర్తలు పిల్లలకు విద్యాభివృద్ధి పెంపొందేల జాగ్రత్తలు తీసుకోవాలని ఎంఈఓ అన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఎంఈఓ- 2 ప్రసాదు, సిడిపిఓ మంగతాయారు, అంగన్వాడీ సూపర్వైజర్లు కార్యకర్తలు, హై స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితుడు రామూర్తి కుటుంబానికి కొమరం భీమ్ యూత్ అండ



చింతూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**) అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలం కుమ్మూరు పంచాయతీ గొర్రెలగూడెం గ్రామం లో నిన్న సాయంత్రం ఆరు నర గంటల సమయం లో మడకం రామూర్తి ఇల్లు అగ్ని ప్రమాదానికి రెండు లక్షల పైచిలికి ఆస్తి నష్టం జరిగింది.దిక్కుతోచని పరిస్థితిలో ఆ కుటుంబం ఉంది కావున కుటుంబానికి తోచిన సహాయం చేయడానికి కొమరం భీమ్ యూత్ కమిటీ సభ్యులు ముందుకు రావడం జరిగింది, ఇలాగే నిత్యవసరాల వస్తువులు కోల్పోయిన కుటుంబానికి కొమరం భీమ్ యూత్ టీమ్ ఆ కుటుంబానికి తక్షణ సాయం నిమిత్తం కోసం కొమరం భీమ్ యూత్ వారు తోచిన సాయం వంట గిన్నెలు, గ్లాసులు, ప్లేట్లు, శంభులు, మంచినూనె 2కేజీలు, 25 కేజీలు బియ్యం, బంగాళదుంప కేజీ, ఉల్లిపాయలు కేజీ, కారం అరకేజీ, పసుపు అరకేజీ, చీర, పాయింట్ షర్ట్, ఇద్దరు పిల్లలకి పాయింట్స్ షర్టు, 25 కేజీలు రైస్, చింతూరు తాసిల్దార్ చిరంజీవి, చింతూరు ఆర్ ఐ విగ్నేష్ కొమరం బీమ్ యూత్ సభ్యులు చేతులు మీదుగా బాధిత కుటుంబానికి సామాగ్రి అందజేయడం జరిగింది.కార్యక్రమంలో కుమ్మూరు వి.ఆర్.ఓ మానే లక్ష్మణ్,తుమ్మల వి.ఆర్.ఓ ముచ్చిక సింగయ్య, కొమరం బీమ్ యూత్ అధ్యక్షులు పొడియం రమేష్, ఉపాఅధ్యక్షులు ముచ్చిక వినోద్, పెసా కమిటీ అధ్యక్షులు ముచ్చిక శివ, సలహా దారులు, ముచ్చిక బాలకృష్ణ, పద్దం అర్జున్, పద్దం మహేష్, పద్దం సురేష్, కాక సీతారామయ్య, గ్రామస్తులు ముచిక ప్రసాద్, పోడియం రామిశెట్టి, పోడియం బుచ్చయ్య, మడివి దుర్గారావు, %ఎ%,వినయ్ కుమార్, ముచ్చిక రవి, ముచ్చిక నవీన్, సోయం సత్తిబాబు, ముచ్చిక సాయికుమార్, పదం రమేష్, పొడియం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పార్టీ నుండి టీడీపీ పార్టీలోకి వలసలు ప్రారంభం-మంత్రి సంధ్యారాణి



సాలూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**) పార్టీ కార్యాలయంలో 4, 5 వార్డుల నుండి రాయప్ప, తాలాడ సామయ్య ఆధ్వర్యంలో 100 కుటుంబాలు వైసిపి పార్టీ నుండి టీడీపీ పార్టీలో చేరికలు: మంత్రి సంధ్యారాణి గారు పార్టీ కార్యాలయంలో రాయప్ప కి, సామయ్య తదితరులకు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి సంధ్యారాణి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, నియోజకవర్గంలో మంత్రి సంధ్యారాణి గారు నిరంతరం ప్రజాదర్బార్ నిర్వహిస్తు, ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ, నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చూసి టీడీపీ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు పార్టీలో చేరిన వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని, సంక్షేమం, అభివృద్దే టిడిపి పార్టీ ధ్యేయమని, తెలిపిన మంత్రి సంధ్యారాణి

## పెసా కమిటీ ఉపాధ్యక్ష కార్యదర్శులకు పెసా చట్టంపై శిక్షణ తరగతులు



చింతూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**) అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం చింతూరు మండల పరిధిలో చిడుమూరు, కొత్తపల్లి, మోతుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఇటీవల ఎన్నికైన,,పెసా,, కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శిలు, వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సహాయక సభ్యులకు చింతూరు ఎంపీడీవో శ్రీ పి.జీ రామకృష్ణ నేతృత్వంలో ఐదవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం మైనది. శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడితూ ఈ యొక్క శిక్షణను సద్వినియోగం చేసుకొని గ్రామాలలో గ్రామసభల ప్రాముఖ్యతను గిరిజన చట్టాలను అమలు పరచడంలో శ్రద్ధ వహించవలసినదిగా సూచించారు. పెసా చట్టానికి సంబంధించిన గ్రామాలలో నిర్వహించవలసిన బాధ్యతలపై బి. ఆంజనేయులు పెసా ట్రైనింగ్ అబ్జర్వేర్ వివరించడం జరిగింది. కార్యక్రమంలో చిడుమూరు సర్పంచ్ కాక అరుణకుమారి, కొత్తపల్లి సర్పంచ్ సోడే తిరుపతమ్మ, చిడుమూరు సెక్రటరీ ఎ వి వి ఆంజనేయులు, కల్లేరు పంచాయతీ సెక్రటరీ అభిలాష్,రామన్నపాలెం పంచాయతీ సెక్రటరీ రమేష్, చదలవాడ %ణూ% బొడ్డు బలరాం,సీనియర్ లాయర్ ఆత్రం నవీన్,పెసా కమిటీ సభ్యులు, ముచ్చిక శివ, సోయం సత్తిబాబు, కుంజా బాలకృష్ణ, పూసం రాఘయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



కొత్తపేట ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**) ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ గణేష్ కుమార్ పాల్గొన్నారు.కొత్తపేట మండలం పలివెల గ్రామంలో పంచాయితీ కార్యాలయం,ఉన్నత పాఠశాలలో మరియు గ్రామంలోని పట్టభద్రుల వద్దకు వెళ్లి తమ ఓటును కూటమి అభ్యర్ధి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్ధించారు.అలాగే కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను,పంచాయితీ అధికారులను, సిబ్బందిని మరియు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలోని ఉద్యోగులను కలసి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం వాడపాలెం గ్రామంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సత్యానందరావు,వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ గణేష్ కుమార్ పాల్గొన్నారు. గ్రామంలో పట్టభద్రుల ఇంటింటికీ తిరిగి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని సత్యానందరావు కోరారు.ఈ కార్యక్రమంలో వాసురెడ్డి రాంబాబు,పి సత్యవతి,కంఠంశెట్టి శ్రీనివాస్,పాలూరి సత్యానందం,బండారు బుల్లితాత, చవల జగన్నాధం,మిద్దె ఆదినారాయణ,ముత్యాల బాబ్జి,ధరణాల రామకృష్ణ,బూసి జయలక్ష్మి భాస్కరరావు,విల్లా మారుతీ,చిక్కట్ల అబ్బు, సదే శ్రీనివాస్,వాసంశెట్టి సత్యనారాయణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.